# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

GREATER HYDERABAD ZONE

**2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థుల బస్ పాస్ ల దరఖాస్తులను ఆన్ లైన్ లో ఫార్వర్డ్ చేసున్నప్పుడు ఆయా విద్యాసంస్థల అధిపతులు (ప్రిన్సిపల్ / డైరెక్టర్ / డీన్స్) పాటించవలసిన నిబంధనలు:**

1. విద్యార్థులకు బస్ పాస్ లను ధృవీకరించే ముందు ఆయా కళాశాలలు తాము అందించే అన్ని కోర్సుల వివరాలను, అవసరమైన పత్రాలను టిఎస్ఆర్టీసీ బస్ పాస్ కార్యాలయం, రెండవ అంతస్తు, రేతిఫైల్, సికిందరాబాద్ లో అందజేసి, అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీలు చెల్లించి నమోదు చేయించుకోవడం ద్వారా బస్ పాస్ కోడ్ ను పొందాలి.
2. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా మరియు టిఎస్ఆర్టీసీ అధికారిక వెబ్ సైట్ https://online.tsrtcpass.in లో ప్రచురించిన నోటీసు ప్రకారం ప్రతి విద్యా సంవత్సరానికి ప్రతి విద్యాసంస్థ క్రొత్త బస్సు పాస్ కోడ్ మంజూరు కొరకు లేదా పాత కోడ్ ను పునరుద్ధరణ కొరకు సంబంధిత అడ్మినిస్ట్రేటివ్ ఫీజు చెల్లించవలెను.
3. అన్ని ప్రైవేటు విద్యాసంస్థలు క్రింద తెలియజేయబడిన విధంగా 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీలు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో **Dy.CAO, TSRTC, Secunderabad** పేరు మీద హైదరాబాద్ లో చెల్లించబడే విధంగా (ముఖ్యముగా ఏ **SBI** బ్రాంచ్ నుండైనా) చెల్లించి, ఆ డిమాండ్ డ్రాఫ్ట్ ను **Dy.CAO/SR's office, JBS,Secunderabad** నందు అందజేసి రసీదు ను పొందగలరు.

| ప్రైవేటు విద్యాసంస్థల రకాలు | బస్ పాస్ కోడ్ లేని విద్యా సంస్థలకు కొత్త కోడ్ కేటాయించుట కొరకు అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీలు | ఇప్పటికే కేటాయించిన బస్ పాస్ కోడ్ పునరుద్ధరణ కొరకు అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీలు |
|---|---|---|
| ఇంజనీరింగ్/మెడికల్(U.G&P.G) | **Rs.6000/-** | **Rs.5000/-** |
| అన్ని రెగ్యులర్ (U.G & P.G) | **Rs.5000/-** | **Rs.4000/-** |
| అన్ని జూనియర్ కళాశాలలు/ డిప్లొమా / ఐటిఐ / వృత్తి విద్యా కళాశాలలు | **Rs.4000/-** | **Rs.3000/-** |
| అన్ని పాఠశాలలు (I to X Classes) | **Rs.3000/-** | **Rs.2000/-** |



Scanned with CamScanner

4. సి.బి.యస్.ఈ, ఐ.సి.యస్.ఈ మరియు ఐ.ఎస్.సి సిలబస్ తో XI మరియు XII తరగతులు కలిగిన పాఠశాలలు కొత్త కోడ్ కేటాయించుట కొరకు రూ. 4,000 / - మరియు ఇప్పటికే కేటాయించిన బస్ పాస్ కోడ్ పునరుద్ధరణ కొరకు రూ. 3,000 / - అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీలు చెల్లించవలెను.

5. <u>అడ్మినిస్ట్రేటివ్ ఫీజు చెల్లించిన ప్రైవేట్ విద్యాసంస్థ లకు చెందిన విద్యార్థుల కు మాత్రమే బస్ పాసులు ఇవ్వబడును.</u>

6. ప్రభుత్వ మరియు ఎయిడెడ్ విద్యాసంస్థలు అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీలు చెల్లించకుండా మినహాయించబడ్డాయి.

7. అన్ని ప్రైవేటు విద్యాసంస్థలు, టిఎస్ఆర్టీసీ అధికారిక వెబ్ సైట్ https://online.tsrtcpass.in లో <u>" అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీల వివరాలు"</u> లింక్ లోని ప్రొఫార్మా లో తెలియజేయబడిన విధంగా సంబంధిత పత్రాల ను అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీలు చెల్లించిన రసీదుతో పాటు టిఎస్ఆర్టీసీ బస్ పాస్ కార్యాలయం, రెండవ అంతస్థు, రేతిఫైల్, సికింద్రాబాద్ లో సమర్పించాలి.

8. ప్రైవేటు విద్యాసంస్థలు మాత్రమే కాకుండా ప్రభుత్వ మరియు ఎయిడెడ్ విద్యాసంస్థలు కూడా టిఎస్ఆర్టీసీ అధికారిక వెబ్ సైట్ https://online.tsrtcpass.in లో అందుబాటులో ఉన్న ప్రొఫార్మా షీట్ లో తెలియజేయబడిన విధంగా సంబంధిత వివరాలను సమర్పించాలి.

9. విద్యా సంస్థ యూజర్ నేమ్ (బస్ పాస్ కోడ్) మరియు పాస్ వర్డ్ వివరాలను ఆర్టీసీకి ఇవ్వబడిన సెల్ ఫోన్ నంబర్ కు సంక్షిప్త సందేశం ద్వారా ఆయా విద్యా సంస్థలకు తెలియజేయబడుతుంది.

10. 12 సంవత్సరాల లోపు వయస్సు లేదా 7వ తరగతి వరకు చదివే విద్యార్థులు మరియు 18 సంవత్సరాల లోపు వయస్సు లేదా 10 వ తరగతి చదువుతున్న బాలికలు టిఎస్ఆర్టీసీ అధికారిక వెబ్ సైట్ నుండి దరఖాస్తు ఫారమును డౌన్ లోడ్ చేసుకొని లేదా దగ్గర లో ఉన్న బస్ పాస్ కేంద్రం నుండి దరఖాస్తు ఫారమును తీసుకొని పూరించి సంబంధిత విద్యాసంస్థ యొక్క హెడ్ మాస్టర్ గారి సంతకం మరియు సీల్ వేయించుకుని దగ్గరలోవున్న బస్ పాస్ కేంద్రం కు వెళ్లి ఉచిత బస్ పాస్ లను పొంద వచ్చును.



Scanned with CamScanner

11. విద్యార్థులు ఆన్ లైన్ లో పూరించిన దరఖాస్తు ఫారములు సంబంధిత విద్యాసంస్థ పేరు మరియు విద్యాసంస్థ బస్ పాస్ కోడ్ వివరాలతో కూడిన విద్యాసంస్థ కు సంబంధించిన ఖాతాలో నమోదుకాబడతాయి. విద్యాసంస్థ యొక్క హెడ్ మాస్టర్/ ప్రిన్సిపల్ / డైరెక్టర్ / డీన్స్, ఆ విద్యార్థి యొక్క వివరాలను సరి చూసుకుని, వివరాలన్నీ సరైనవని నిర్ధారించుకొనిన తర్వాత మాత్రమే దరఖాస్తు ఫారమును ఆర్టీసీకి ఆన్ లైన్ లో https://mis.tsrtcpass.in ద్వారా ఫార్వర్డ్ చేయాలి. ఆ తదుపరి మాత్రమే టిఎస్ఆర్టీసీచే సదరు విద్యార్థికి వారు ఎంచుకున్న బస్ పాస్ కేంద్రం లో పాస్ జారీ చేయబడుతుంది.

12. ఆన్ లైన్ ద్వారా విద్యార్థి బస్ పాస్ కోసం దరఖాస్తు చేసిన తరువాత వచ్చే కంప్యూటర్ ముద్రిత దరఖాస్తు ఫారమును ఆ సంస్థ యొక్క ప్రిన్సిపల్ / డైరెక్టర్ / డీన్స్ ధ్రువీకరణ చేయాలి.

13. బస్సు పాస్ కోసం దరఖాస్తు చేసే విద్యార్థి ఫుల్ టైం కోర్స్ రెగ్యులర్ విధానం లో చదువుతూ ఉండాలి. దూర విద్యా విధానంలో చదువుతున్న విద్యార్థులు స్టూడెంట్ బస్సు పాస్ పొందుటకు అనర్హులు.

14. సాయంత్రం వేళ నడపబడే కళాశాల లో చదువుతున్న విద్యార్థులు నిరుద్యోగ సర్టిఫికెటును సమర్పించాలి.

15. స్టైపెండ్ లేదా ఫెలోషిప్ తీసుకుంటున్న విద్యార్థుల బస్సు పాస్ దరఖాస్తుల ను ధ్రువీకరించ రాదు.

16. 35 సంవత్సరాలు నిండిన లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న విద్యార్థుల బస్సు పాస్ దరఖాస్తుల ను ధ్రువీకరించ రాదు.

17. ఫ్రీ ( సిటీ & డిస్ట్రిక్ట్ ), రూట్ ( సిటీ & డిస్ట్రిక్ట్ ) పాసులు తీసుకునే విద్యార్థుల యొక్క దరఖాస్తుల ను ప్రిన్సిపల్ / డైరెక్టర్ / డీన్స్ ధ్రువీకరణ చేస్తున్నప్పుడు అట్టి దరఖాస్తులు విద్యార్థుల నివాస స్థలం చిరునామా నుండి విద్యా సంస్థ చిరునామాకు మాత్రమే వుండేటట్టు తప్పనిసరిగా చూడాలి. ఆర్ టి సి బస్సులు నడిచే రూట్ లో మాత్రమే పాసులు ఇవ్వబడును.

18. 12 సంవత్సరాల లోపు వయస్సు లేదా 7వ తరగతి వరకు చదివే విద్యార్థులు మరియు 18 సంవత్సరాల లోపు వయస్సు లేదా 10 వ తరగతి చదువుతున్న బాలికలు మాత్రమే ఈ విద్యా సంవత్సరం 2022-23 నందు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కోసం అర్హులు . ఈ ఫ్రీ పాస్ లు ఈ సంవత్సరం 15 – జూన్ - 2022 నుండి 30 - సెప్టెంబర్ - 2022 వరకు జారీ చేయబడతాయి.



Scanned with CamScanner

19. టిఎస్ఆర్టీసీ డేటా బేస్ లో నమోదు చేయబడిన విద్యాసంస్థ వివరాలలో, తదుపరి పేరు / చిరునామా / బోధన చేసే కొత్త కోర్సులు వంటి ఏవైనా మార్పులు ఉన్నయెడల ఆ సంస్థ విద్యార్థుల బస్సు పాస్ దరఖాస్తులను ధ్రువీకరణ చేసి ఫార్వర్డ్ చేయక ముందే అవసరమైన పత్రాలను సమర్పించి, ఆయా మార్పులను నమోదు చేయించాలి లేనియెడల ఆ విద్యాసంస్థ పై జరిమానా (రూ.25,000/- లేదా అంతకు మించి) విధించడం , క్రమశిక్షణ చర్య తీసుకోవడం , బస్సు పాస్ కోడ్ ను బ్లాక్ చేయడం జరుగుతుంది.

20 కోర్సు ముగిసిన, దూర విద్యా విధానం లో చదివే విద్యార్థుల దరఖాస్తులు మరియు స్టైపెండ్ లేదా ఫెలోషిప్ తీసుకుంటున్న విద్యార్థుల దరఖాస్తులు మరియు సంస్థ యొక్క సిబ్బందిని విద్యార్థి గా పరిగణిస్తూ ధ్రువీకరణ చేసి ఫార్వర్డ్ చేయరాదు. యదార్థ విద్యార్థులు కాని దరఖాస్తుల ధ్రువీకరణ తీవ్రంగా పరిగణింపబడుతుంది. అలా పంపబడిన బస్ పాస్ ల మొత్తం మరియు ఆర్డినరీ జనరల్ బస్ పాస్ (ప్రస్తుతం రూ.1150/ -) మొత్తానికి వచ్చే వ్యత్యాసం ను వసూలు చేయడం తో పాటు విద్యాసంస్థ పై జరిమానా (రూ.25,000/- లేదా అంతకు మించి) విధించడం , క్రమశిక్షణ చర్య తీసుకోవడం, బస్సు పాస్ కోడ్ ను బ్లాక్ చేయడం జరుగుతుంది.

21 అడ్మిషన్ రద్దు చేయబడిన, చదువు మానేసిన, దీర్ఘకాలికంగా గైర్హాజరు అవుతున్న విద్యార్థుల వివరాలు తప్పనిసరిగా తెలియజేయవలెను. తద్వారా అట్టి విద్యార్థుల బస్ పాస్ సదుపాయాన్ని నిలిపివేయడం జరుగుతుంది.

22 విద్యార్థుల యొక్క దరఖాస్తుల వాస్తవికతను ధృవీకరించడానికి, టిఎస్ఆర్టీసీ తనిఖీ అధికారులు/ సిబ్బంది విద్యాసంస్థను సందర్శించేటప్పుడు, బస్ పాస్ కోడ్ అలాట్ మెంటు లెటర్ / అడ్మిషన్ రిజిస్టర్ / అడ్మినిస్ట్రేటివ్ ఫీజు చెల్లింపు వివరాలు / స్టూడెంట్స్ అలాట్ మెంటు ఆర్డర్ మొదలైన వివరాలను మరియు బస్ పాస్ తీసుకున్న సదరు విద్యార్థిని చూపమన్నపుడు చూపించడం తప్పనిసరి గా ఏర్పాటు చేయవలెను. తనిఖీ పూర్తి అయిన తర్వాత స్కూల్/కాలేజీ/యూనివర్సిటీ లెటర్ హెడ్ పై ఆ వివరాలను నమోదు చేసి తనిఖీ అధికారులు/ సిబ్బంది కి అందజేయవలెను.

23 తనిఖీ ప్రక్రియ ప్రారంభించడంలో ఆలస్యం, తనిఖీ కొరకు అడ్మిషన్ రిజిస్టర్ చూపించకపోవడం, ప్రక్రియ నిర్వహణ లో సహకరించకపోవడం, ప్రక్రియ నిర్వహించుటకు తిరస్కరించడం, తనిఖీ ప్రక్రియ తర్వాత లేఖను జారీచేయకపోవడం వంటి విషయాలు తీవ్రంగా పరిగణించబడును. ఇట్టి విషయాలలో ఎటువంటి నోటిసు లేకుండా స్కూల్/కాలేజీ/యూనివర్సిటీ బస్ పాస్ కోడ్ బ్లాక్ చేయబడుతుంది. తదుపరి అట్టి సంస్థ ఇచ్చే సంతృప్తికరమైన వివరణపై విద్యాసంస్థ కోడ్



Scanned with CamScanner

పునరుద్ధరించబడుతుంది. విద్యాసంస్థ ఇచ్చే వివరణపై సంతృప్తి చెందని యెడల, కార్పొరేషన్ నియమాల ప్రకారం, అట్టి విద్యాసంస్థ ల బస్సు పాస్ కోడ్ బ్లాక్ చేయడం,జరిమానా (రూ.25,000/- లేదా అంతకు మించి) విధించడం జరుగుతుంది.

24 ఒక సంస్థ యొక్క బస్ పాస్ కోడ్ ను ఇతర విద్యాసంస్థలు దుర్వినియోగం చేయడం / ఒక బ్రాంచ్ బస్ పాస్ కోడ్ ను అదే గ్రూపులోని ఇతర బ్రాంచ్ లు దుర్వినియోగం చేయడం / నమోదు చేయబడిన చిరునామా వద్ద కాకుండా వేరే చిరునామా లో తరగతులు నిర్వహించడం/ నమోదు చేసిన కోర్సులు కాకుండా వేరే కోర్సుల విద్యార్థుల యొక్క దరఖాస్తుల ను ధృవీకరించడం/ ఒక సింగిల్ కోడ్ తో వేర్వేరు బ్రాంచ్‌ల విద్యార్థుల యొక్క దరఖాస్తులను ధృవీకరించడం వంటి విషయాలు తీవ్రంగా పరిగణించబడును. ఇట్టి విషయాలలో కార్పొరేషన్ నియమాల ప్రకారం, అట్టి విద్యాసంస్థ ల బస్సు పాస్ కోడ్ బ్లాక్ చేయడం, జరిమానా (రూ.25,000/- లేదా అంతకు మించి) విధించడం జరుగుతుంది.

25 విద్యాసంస్థ ల యొక్క విలీనానికి సంబంధించి, అట్టి విద్యాసంస్థ ల విలీనాన్ని ధృవీకరించే అవసరమైన పత్రాలను, విద్యార్థుల బస్ పాస్ యొక్క దరఖాస్తుల ను ప్రిన్సిపల్ / డైరెక్టర్ / డీన్ ధృవీకరించడం కంటే ముందుగా సమర్పించ వలెను.

26స్వయంప్రతిపత్తి కలిగిన కళాశాలలు తమ విద్యార్థుల కు బస్సు పాస్ సదుపాయాన్ని పొందేందుకు, తత్సంబంధిత అథారిటీ చే జారీ చేయబడిన స్వయంప్రతిపత్తి యొక్క మంజూరు కాపీని, కళాశాల అందించే కోర్సులతో సహా కోర్సుల వారీగా అకడమిక్ క్యాలెండర్ ను సమర్పించాలి.

27 ఎయిడెడ్ సంస్థలన్నీ, గ్రాంట్ ఇన్ ఎయిడ్ కాపీ (కళాశాలల విషయంలో) / DEO లేదా MEO యొక్క ప్రొసీడింగ్స్ (పాఠశాలల విషయంలో), మాధ్యమంతో పాటుగా మంజూరు చేయబడిన సెక్షన్లు, సిబ్బంది జీతాలకు సంబంధించి తాజా బడ్జెట్ కాపీ సమర్పించాలి.

28 స్కూల్/కాలేజీ/యూనివర్సిటీ యజమాన్యము తమ విద్యాసంస్థ నోటీసు బోర్డు లో బస్ పాస్ లు తీసుకునే విద్యార్థుల సౌకర్యార్థం టిఎస్ఆర్టీసీ అధికారిక వెబ్ సైట్ https://online.tsrtcpass.in , టిఎస్ఆర్టీసీ చే కేటాయించబడిన బస్ పాస్ కోడ్ మరియు ఈ క్రింద తెలియజేయబడిన బస్సు పాస్ కేంద్రాల పేర్లు సవివరంగా ఏర్పాటుచేయవలెను.



Scanned with CamScanner

# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

GREATER HYDERABAD ZONE

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | అబిడ్స్ | 11 | ఘట్ కేసర్ | 21 | లోతుకుంట | 31 | శంషాబాద్ |
| 2 | అఫ్జల్ గంజ్ | 12 | హయత్ నగర్ | 22 | మేడ్చల్ | 32 | ఎస్ ఆర్ నగర్ |
| 3 | అరాంఘర్ | 13 | ఇబ్రహీం పట్నం | 23 | మెహదీపట్నం | 33 | షాపూర్ నగర్ |
| 4 | బాలానగర్ | 14 | జేబీఎస్ | 24 | మిధాని | 34 | సుచిత్ర |
| 5 | సీబీఎస్ | 15 | కాచిగూడ | 25 | మొయినాబాద్ | 35 | తార్నాక |
| 6 | దార్మినార్ | 16 | కోఠి టర్మినల్ | 26 | ఎన్ జి ఓ కాలనీ | 36 | తుక్కుగూడ |
| 7 | దిల్ సుఖ్ నగర్ | 17 | కేపీహెచ్ బీ | 27 | పఠాన్ చెరు | 37 | ఉప్పల్ |
| 8 | ఈ సి ఐ ఎల్ x రోడ్ | 18 | కూకట్ పల్లి బస్సు స్టేషన్ | 28 | రేతిఫైలు- సికింద్రాబాద్ | 38 | ఉప్పల్ x రోడ్స్ |
| 9 | ఫారుఖ్ నగర్ | 19 | ఎల్ బి నగర్ | 29 | రిసాలా బజార్ | 39 | వనస్థలిపురం |
| 10 | జిహెచ్ఎమ్ సి హెడ్ ఆఫీస్ | 20 | లింగంపల్లి | 30 | సనత్ నగర్ | 40 | ఉమెన్స్ కాలేజ్, కోఠి |

ఇ. యాదగిరి

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

గ్రేటర్ హైదరాబాద్ జోన్

టిఎస్ఆర్టీసీ



Scanned with CamScanner